గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.ఎ.రాజశేఖర్ రెడ్డి

రిట్ పిటిషన్ సంఖ్య58/2015

ఉత్తర్వు:-

పిటిషనర్ తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలు మరియు పంచాయతీ రాజ్, రెవెన్యూ , హోమ్ ఇంకా మైన్స్ తరపు విద్యావంతుడైన ప్రభుత్వ న్యాయవాదుల వాదనలు వినిపించారు.

2. ఈ రిట్ పిటిషనులో పిటిషనర్ ఆరోపణ ఏమిటంటే, రిజిస్ట్రేషన్ నంబర్లు ఎపి.37 ఎ.ఎఫ్. 1680 మరియు ఏపి.07బి 9860 కలిగిన పిటిషనరుకు చెందిన ట్రాక్టర్ మరియు ట్రైలర్ ను నాలుగో ప్రతివాది నిబంధనలకు విరుద్ధంగా స్వాధీన పర్చుకున్నారు. మరియు సదరు స్వాధీనపు చర్య చట్ట వ్యతిరేకమైనది మరియు నిరంకుశమైనది.

3. ఇసుక అక్రమ రవాణా జరిగిందనే ఆరోపణలున్న వాహనాలను స్వాధీనం చేసుకునే అధికారం గతంలో జి.ఓ.యం.యస్ నంబరు.186 (ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మైన్స్-I) డిపార్ట్ మెంట్ తేది.17-12-2013 పరిధిలో ఉండేది. ఆ జి.ఓ.ప్రస్తుతం రద్దు చేయబడి దాని స్థానంలో జి.ఓ.యం యస్ నంబరు.95 (ఇండస్ట్రీస్ అండ్ కామర్స్ మైన్స్- IV) డిపార్ట్మెంట్ తేది.28-08-2014 జారీ అయింది.

4. కొత్త రూల్స్ లో మొదటి మరియు రెండవసారి జరిగే నేరారోపణలపై జరిమానా విధించేలా నిబంధన పొందుపరచబడింది. ఆ తరవాత జరిగే నేరారోపణలపై సాధికార అధికారికి ఇసుక అక్రమ రవాణా వాహనాన్ని జప్తు చేసే విచక్షణాధికారం ఇవ్వబడింది. ఉద్దేశించబడిన రూల్స్ ఇంకా ఏం చెబుతున్నాయంటే జప్తు చేయబడిన తన వాహనాన్ని

సమర్ధత న్యాయస్థానం ఆదేశించిన వెంటనే అప్ప చెప్పగలనని వాహన యజమాని బాండు రాసిచ్చిన మీదట సదరు వాహనాన్ని జప్తు చేసిన అధికారి విడుదల చేయవచ్చు. రూల్ 18లో ఈ నిబంధనలు పొందుపర్చబడ్డాయి. అవి ఈ కింది విధంగా ఉన్నాయి.

“18 నేరాలు:

(i) ఎక్కడైతే క్రమమైన వే బిల్లు లేకుండా ఈ నిబంధనలకు వ్యతిరేకంగా వాహనాన్ని ఇసుక అక్రమ రవాణాకు వినియోగించినట్లయితే..

(ఎ) ఒకవేళ వాహనం గనక అక్రమ ఇసుక సేకరణ మరియు రవాణా చేస్తూ పట్టుబడినయిట్లతే ఈ రూల్స్ ప్రకారం ఒక్కొక్క వాహనానికి కింద పేర్కొన్న విధంగా జరిమానా విధించబడుతుంది.

| వాహన రకం | మొదటిసారి అపరాధి జరిమానా మొత్తం (రూ.) | రెండవ సారి అపరాధి జరిమానా మొత్తం (రూ.) |
|---|---|---|
| ట్రాక్టర్ | 15,000 | 45,000 |
| లారీ 10 టన్నుల తూకము వరకు | 45,000 | 75,000 |
| 10 కంటే ఎక్కువ సామర్థ్యం గల లారీలు | 75,000 | 1,50,000 |

(బి) ఒకవేళ వాహనం రెండు దఫాల కన్నా ఎక్కువగా పట్టుబడినట్లయితే, సదరు వాహనాన్ని ఇసుకతో సహ ప్రభుత్వ అధికారం గల ఏ అధికారి అయినా ఎప్పటికప్పుడు అధికారిక ప్రకటన ద్వారా స్వాధీన పర్చుకోవచ్చు.

(ii) ప్రతి ప్రభుత్వాధికారి సదరు సబ్-రూల్ (1) ప్రకారం ఏదేని వాహనం స్వాధీన పర్చుకున్న యెడల ఆ వాహనం పైన దాన్ని స్వాధీన పర్చుకున్నట్లుగా గుర్తువేసి ఆ స్వాధీనతకి సంబంధించిన నివేదికని సమర్థత న్యాయస్థానానికి సమర్పించాలి.

(iii) ఏ అధికృత అధికారి అయినా ఏదేని వాహనం స్వాధీన పర్చుకున్నట్లయితే వాహనాన్ని స్వాధీన పరచుకునే ఉత్తర్వు విడుదల చేయాలి.

(iv) ఏ వాహన స్వాధీనానికి సంబంధించి సబ్-రూల్ కింద ఉత్తర్వులు జారీ చేయరాదు.

(v) ఏ వ్యక్తి నుంచైతే వాహనం స్వాధీన పరచుకున్నారో ఆ వ్యక్తి ఈ విధంగా ఇస్తే తప్ప:-

(ఎ) సదరు ఆస్తిని స్వాధీన పరచుకోవడాని గల కారణాలను తెలియజేస్తూ ఆ వ్యక్తికి వ్రాత పూర్వక నోటీసు.

(బి) నోటీసులో నిర్ణయింపబడిన సమయం లోపల స్వాధీనతకు భిన్నంగా వ్రాత పూర్వక నివేదన ఇవ్వడానికి అవకాశం, మరియు

(సి) విషయానికి సంబంధించి చెప్పుకోవడానికి తగిన అవకాశం.

(VI) సబ్-రూల్ (4)లోని నిబంధనలకు భంగం కలగకుండా సబ్-రూల్(3) కింద ఎలాంటి యంత్ర సముదాయం/వాహనం స్వాధీనత ఉత్తర్వులు వెలువరించరాదు, వాహన యజమాని గనక దాని నుంచి అధీకృత అధికారి సంతుష్టి చెందే విధంగా నిరూపించగలిగితే, ఆ వాహనం తన ఎరుక, సమ్మతి లేకుండా, తనకు తెలియకుండా వ్యవహారాలు

కొనసాగిస్తోందని లేక తన ఏజెంటు ఏదైనా రహస్య సమ్మతితో గాని, లేక వాహనం అధీనంలో ఉంచుకున్న వ్యక్తి గాని నేరం చేసియున్నట్లయితే మరియు వారిలో ఒక్కొక్కరు సముచిత ఇంకా అవసరమైనటువంటి వినియోగానికి ముందు జాగ్రత్తలు తీసుకొనవలెను.ఏ వ్యక్తికి వినే అవకాశం ఇవ్వకుండా, ప్రతి కూలంగా ఎలాంటి ఉత్తర్వులు జారీ చేయరాదు.

(VII) ఏ అధికారి అయిన వాహనాన్ని సబ్-రూల్(1) (iii) ప్రకారం స్వాధీనపర్చుకుని సదరు విషయాన్ని నివేదిక ద్వారా సబ్-రూల్ (2) కింద సమర్ధత న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లి ఆ వాహనాన్ని విడుదల చేయాలని, దాని యజమాని చేత విడుదల చేసిన వాహనాన్ని సమర్ధత న్యాయస్థానం ఆదేశాలననుసరించి హాజరు పరుస్తానని బాండ్ రాయించుకుని విడుదల చేయాలి.

(VIII) ఈ రూల్ ప్రకారం స్వాధీన పర్చుకున్న వాహనాన్ని సంబంధిత స్టేషన్ హౌస్ ఆఫీసర్/మోటారు వెహికల్ ఇన్ స్పెక్టరు అధీనంలో ఉంచాలి, సమర్ధత న్యాయస్థానము నుంచి దాని పరిష్కారపు ఉత్తర్వులు వెలువడేంత వరకు.

IX) అటువంటి నివేదిక సబ్-రూల్ (2) ప్రకారం ఏదైనా అందిన వెంటనే మేజిస్ట్రేటు తగిన చర్యలు చేపట్టాలి, నిందితుని విచారణ మరియు వాహన పరిష్కార నిమిత్తం చట్టానికి అనుగుణంగా.

5. పై నిబంధన దృష్టిలో ఉంచుకొని వాహనం స్వాధీన పర్చుకున్న అధికారికి వివరణతో కూడిన సంజాయిషీ సమర్పించాల్సిందిగా పిటిషనరుని ఆదేశించడమైనది; దరఖాస్తు అందిన తేదీ నుండి మూడు రోజులలోపు ఆ అధికారి మొదటి లేదా రెండవ సారి నేరానికి పాల్పడటానికి వాహనం ఉపయోగించబడిందా అని పరిశీలించాలి; ఆ తర్వాత నిర్ధిష్ట జరిమానాతో వాహనం విడుదల చేసే విషయాన్ని పరిశీలించాలి. ఒకవేళ, అందుకు భిన్నంగా, వాహనం గనక నేరానికి పాల్పడడానికి మూడు లేక నాలుగు సార్లు ఉపయోగించి ఉన్నట్లయితే, సంబంధిత అధికారి వాహనం విడుదల చేసే విషయాన్ని రూల్ 18(VII) కు

అనుగుణంగా పరిశీలించి, ఆ వాహనాన్ని స్వాధీన పరచుకున్న అధికారి సూచించిన సమర్ధత న్యాయస్థానం ఆ వాహనం హాజరు పరచాలని ఆదేశించినపుడు తీసుకురాగలన్న పూచీ పత్రం వాహన యజమాని సమర్పించినపుడు సంబంధిత అధికారి ఆ వాహనాన్ని విడుదల చేయాలి.

6. ఉత్తర్వులు వెలువరించడానికి సంబంధి ఈ పూర్తి ప్రక్రియ పిటిషనర్ నివేదన పత్రం సమర్పించిన నాటి నుంచి మూడు రోజుల్లోగా ముగించాలి; మరియు రూల్ 18(i) (ఎ), పరిధిలోకి వచ్చే అభియోగాల పైన నిర్ధిష్ట జరిమానా చెల్లింపు జరిగిన తర్వాత వాహనం విడుదల చేయడానికి అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించడమైనది; మరియు ఇతరమైన అభియోగాలలో రూల్స్ లోని రూల్ 18 (VII) ప్రకారం బాండ్ సమర్పించాలి.

7. ఆ ప్రకారంగా, రిట్ పిటిషన్ పరిష్కరించడమైనది. ఖర్చులకు సంబంధించి ఎటువంటి ఉత్తర్వు లేవు. ఫలితంగా, వివిధ పిటిషన్లు ఏమైనా మిగిలి ఉంటే, వాటిని ముగించడమైనది.

_ _ _ _ _ _ _ _ _ _ _ _ _

ఎ. రాజశేఖర్ రెడ్డి, న్యాయమూర్తి

తేదీ: 07.01.2015